నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

మంగళవారం 02, జనవరి 2024 | పేజీలు: 04

## కన్నుల పండుగగా నూతన సంవత్సర వేడుకలు




### ఈ నూతన సంవత్సరం ప్రజల జీవితాల్లో ...

# వెలుగులు నింపాలి

- తనను కలిసేందుకు వచ్చే నాయకులు ప్రజలు బొకేలకు బదులు మొక్కలు నోటు పుస్తకాలు అందించి నూతన ఒరవడిని సృష్టించాలి
- బహుమతుల రూపంలో వచ్చే పుస్తకాలను పేద విద్యార్థులకు అందజేస్తాం
- హనుమాండ్ల ఝాన్సీ యశస్వినిరెడ్డి

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)జనవరి 01:** పట్టణ కేంద్రంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు సుంచు సంతోష్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి,ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి కాంగ్రెస్ శ్రేణుల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం పార్టీ నాయకులు అభిమానులు శ్రేయోభిలాషులు నోటు పుస్తకాలు, మొక్కలు తెచ్చి శు భాకాంక్షలు తెలిపిన సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇకనుండి తమను కలిసేందుకు వచ్చే వారు ఎవరైనా బొకే లకు బదులుగా మొక్కలు నోట్ పుస్తకాలు తీసుకుకావాలని నూతన వరవడిని సృష్టించాలని పిలుపునిచ్చారు.



2 లో



2 లో

# చదవాలనుంది కానీ....
# చదవలేక పోతున్నా....?

- ఆదివాసులు ఉన్నత చదువులు చదవాలనుకున్న ఐటీడీఏ అధికారుల ప్రోత్సాహం నిల్...
- బతుకుతెరువు కోసం ఓ స్వచ్ఛంద సంస్థలో పనిచేస్తున్న..
- స్థానికంగా చదువుకున్న చెంచులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి
- బిఎస్సీ, బీఈడీ చదివిన ఫలితం లేదు
- ఆవేదన వ్యక్తపరచిన మండ్లి పెద్దులు



2 లో

# దుర్వాసన వెదజల్లుతున్న మల్లంకుంట

## ఇబ్బంది పడుతున్న విద్యార్థులు

# చదవాలనుంది కానీ.... చదవలేక పోతున్నా.....?

**ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిది (నేటి ఫోకస్ న్యూస్) చారగొండ వెంకటేష్ జనవరి 1:**

ఆదివాసి గిరిజనుల కోసం ప్రభుత్వాలు లక్ష రూపాయలు ఖర్చు చేస్తూ వారి అభివృద్ధి, జీవన శైలిలో మార్పు, విద్య, వైద్యం కోసం ప్రతి సంవత్సరం ఐటీడీఏ కార్యాలయానికి ప్రత్యేక నిధులు కేటాయించడం జరుగుతుంది. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ లో దాదాపు 40కి పైగా చెంచుపెంటలున్నాయి. నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఐటీడీఏ ఓటరు జాబితా ప్రకారం దాదాపు 8 వేల పైచిలుకు జనాభా ఉందన్నారు. చెంచుల జీవన శైలి, వారి అభివృద్ధి చెందెందుకు ఐటీడీఏ కార్యాలయం మన్ననూర్ గ్రామంలో ఏర్పాటు చేయడం జరిగిందని పెట్రోల్ చేన్ చెంచుపేటకు చెందిన మ%శీ%డ్లి పెద్దులు తెలిపారు.



**చదవాలనుంది కానీ, చదవలేక పోతున్నాను....**

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండల పరిధిలోని పెట్రల్ చేన్ చెంచు పెంటకు చెందిన మ%శీ%డ్లి పెద్దులు తండ్రి ఎల్లయ్యకు జన్మించాడు. సోమవారం మండ్లి పెద్దులు ఫోకస్ నేటి దినపత్రికతో మాట్లాడుతూ...... రేక్కడితే గాని డొక్కాడని పరిస్థితి మా కుటుంబనిదన్నరు. మా అమ్మానాన్నకు ఐదు మంది సంతానం, అందరికీ చదువుకోవాలని పట్టుదల ఉన్నప్పటికీ అమ్మానాన్న స్తోమత బట్టి కొంతవరకు మన్ననూర్ పిటీజీ హాస్టల్ లో చదవడం జరిగిందని తెలిపారు. నాకు చిన్నప్పటినుండి బాగా చదివి పేరు ప్రతిష్టలు సంపాదించడంతోపాటు అంతరించిపోతున్న నా చెంచు జాతికి అభివృద్ధిపరిచేందుకు విద్యారంగంలో ముందుకు వెళ్దామంటే ఆర్థిక స్తోమత లేక బిఎస్సీ, బీఈడీ చేసి మౌనంగా ఉండిపోతున్నానని పెద్దులు ఆవేదన వ్యక్తం చేశారు. బ్రతుకుతెరువు కోసం " యాక్సి"అనే స్వచ్ఛంద సంస్థలో రూ.13 వేలకు ఆంధ్ర, తెలంగాణ సరిహద్దులో కోఆర్డినేటర్ గా పనిచేస్తున్నానన్నారు. ......ఏదైనా చిన్నపాటి ఉద్యోగ అవకాశం కల్పిస్తే స్థానికంగా ఉండి పై చదువుల కోసం ముందుకెళ్తా.... స్థానికంగా సంబంధిత ఐటిడిఏ ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి నాలాంటి వారు ఎంతోమంది చెంచులు చదువుకోవడానికి ఆసక్తిగా ఉన్నారని, వారి కోసం ఐటిడిఏ ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి కొనసాగించి, పై చదువులు చదివించే దిశగా ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. స్థానికంగా ఏదైనా చిన్నపాటి ఉద్యోగ అవకాశం కల్పిస్తే అమ్మానాన్నలు, భార్య పిల్లలను చూసుకుంటూ, నా సంకల్పం ఏదైతే ఉందో ఉన్నత చదువులు చదివేందుకు ముందుకు వెళ్తానని ఫోకస్ న్యూస్ తో తమ గోడును వెళ్లబుచ్చుకున్నారు.

..... చెంచులు పై చదువుల కోసం ముందుకు రావాలంటే స్పెషల్ క్లాసుల ఇంటర్వ్యూలు పెట్టి తీరాలి.... ఐటీడీఏ ఆధ్వర్యంలో టెన్త్, ఇంటర్, డిగ్రీ చదివిన చెంచు విద్యార్థులకు స్థానికంగా ప్రత్యేకంగా స్పెషల్ ఇంటర్వ్యూ, క్లాసులను ఏర్పాటు చేస్తే వారు ఎదుగుదలకు తోడ్పాటు అందించిన వారవుతారని ప్రాధేయపడ్డాడు. చెంచు విద్యార్థులు డ్రాప్ అవుట్ కావడానికి అటు తల్లిదండ్రులు, ఇటు సంబంధిత అధికారుల ఉత్సాహం లేకపోవడం వల్లే విద్యారంగంలో ఆదివాసి విద్యార్థులు ముందుకు వెళ్లకుండా వెనుకబడి పోతున్నారని పెద్దులు చెప్పుకొచ్చారు.

# రాజీవ్ చౌక్ లో డబ్బాల పంచాయతీ

**-కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకుల వాగ్వాదం**

**-చిరు వ్యాపారుల దగ్గర డబ్బులు వసూలు చేసిన చైర్మన్**

**-చైర్మన్ తీరుపై కాంగ్రెస్ నాయకుల నిలదీత**

**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) జనవరి 1:**



జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌక్ లో చిరు వ్యాపారులకు డబ్బాలు వేయిస్తానని మునిసిపల్ చైర్మన్ గట్టు యాదవ్ డబ్బులు తీసుకోవడం ఎంతవరకు సమంజసం అని కాంగ్రెస్ నాయకులు నిలదీశారు. గత ప్రభుత్వ హయాంలో రోడ్ల విస్తరణతో పాటు పట్టణ సుందరీకరణ కోసం నాటి మునిసిపాలిటీ చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా రాజీవ్ చౌక్ లో మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ కు ఆనుకొని చిరు వ్యాపారస్తులు తడకల షెడ్లు వేసుకుని వ్యాపారం చేసుకునేవారు. కాగా తడకల షెడ్ల స్థానంలో డబ్బాలు వేయించి ఇస్తానని మునిసిపల్ చైర్మన్ గట్టు యాదవ్ నిబంధనలకు విరుద్ధంగా ఒక్కొక్క చిరు వ్యాపారి దగ్గర 50 వేల చొప్పున సుమారు ఆరు లక్షలు తీసుకొని వారికి అన్యాయం చేశాడని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. డబ్బులు ఇచ్చి ఎనిమిది నెలలు గడుస్తున్నా నేటికీ పనులు ప్రారంభించకపోవడంతో రెండు మూడు రోజుల క్రితం కొందరు చిరు వ్యాపారస్తులు మునిసిపల్ చైర్మన్ గట్టు యాదవ్ ను గట్టిగా నిలదీయడంతో డబ్బులు తీసుకున్న ఉదాంతం బయటపడే అవకాశం ఉందని, అలాగే ఆయనపై అవిశ్వాస తీర్మానం పెడతారన్న ప్రచారం ఊపందుకోవడంతో వెంటనే ఓ మధ్యవర్తి ద్వారా పనులు ప్రారంభించేందుకు రెండు రోజుల క్రితం అక్కడ మట్టిని పోయించారు. స్థానిక కౌన్సిలర్ అనుమతి లేకుండా పనులు ఎలా ప్రారంభిస్తారని కాంగ్రెస్ నాయకులు సోమవారం సంఘటనా స్థలానికి చేరుకుని పనులు అడ్డుకున్నారు. అలాగే చిరు వ్యాపారులకు న్యాయం చేయాలంటే మునిసిపాలిటీ ద్వారా వారికి రసీదు ఇచ్చి పనులు ప్రారంభించాలని అలా కాకుండా మున్సిపల్ చైర్మన్ డబ్బులు తీసుకొని పనులు ఎలా ప్రారంభిస్తాడని గట్టిగా నిలదీయడంతో కాంగ్రెస్ వర్సెస్ బిఆర్ఎస్ నాయకులు ఒకరిపైనొకరు ప్రత్యారోపణలు చేసుకుంటూ వాదనకు దిగారు. వెంటనే పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరువర్గాలను చెదరగొట్టారు.

# కన్నుల పండుగగా నూతన సంవత్సర వేడుకలు

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్ చారగొండ వెంకటేష్, జనవరి 1:**

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలను ప్రతి ఒక్కరు కన్నుల పండుగగా నిర్వహించుకున్నారు. 2023 సంవత్సరం నుండి 2024 నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా అర్ధరాత్రి ప్రతి ఒక్కరు కేకులు కట్ చేసి, స్వీట్లు పంచుకుంటూ, టపాకాయలు, బాణసంచా పేలుస్తూ, హ్యాపీ న్యూ ఇయర్ వేడుకల సంబరాలు నిర్వహించుకున్నారు. ఒకరినొకరు హ్యాపీ న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. 2023 సంవత్సరంలో జరిగిన జ్ఞాపకాలను నెమరేసుకుంటూ నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా సంబరాలు నిర్వహించుకున్నారు. నూతన సంవత్సరంలో కి వచ్చిన సందర్భంగా సోమవారం రోజు ప్రధాన దేవాలయాలు, చర్చిలు, మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు పూజలు నిర్వహించారు. కొన్నిచోట్ల నూతన సంవత్సరం సందర్భంగా సహ కుటుంబ సమేతంగా ఆలయాల దగ్గరికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం అర్ధరాత్రి డిజె సౌండ్ లతో డ్యాన్సులు, నృత్యాలు చేస్తూ, న్యూ ఇయర్ లో పాలుపంచుకున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎక్కడ ఎలాంటి ఆవంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఆయా జిల్లాల పోలీసు యంత్రాంగం ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది.




# ఈ నూతన సంవత్సరం ప్రజల జీవితాల్లో వెలుగుల నింపాలి..

(మొదటిపేజీ తరువాయి..)

ఈ నూతన ఒరవడి ఇంతింతై వటుడింతై వ్యాప్తి చెందాలని ఆకాంక్షించారు. బహుమతుల రూపంలో వచ్చే పుస్తకాలు,ఇంకా విద్యార్థులకు ఉపయోగపడే వస్తువులు ఏమైనా వస్తే మా స్వశక్తితో చేసే సేవలో భాగస్వామ్యం చేసి చదువుకునేపేద విద్యార్థులకు అందజేస్తామన్నారు. ఈ నూతన సంవత్సరం ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపి రెట్టింపైన ఉత్సాహంతో ముందుకు నడిపించే విధంగా వారి ఇంటిల్లిపాది కుటుంబాలలో సుఖ సంతోషాలు వెల్లివిరియాలని అష్ట ఐశ్వర్యాలు ప్రాప్తించాలని వారు చేపట్టే పనులలో విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, విజయ పాల్ రెడ్డి, హనుమాండ్ల తిరుపతి రెడ్డి, నరేందర్ రెడ్డి, కాందాడి అశోక్ రెడ్డి, కాందాడి అచ్చిరెడ్డి ఎస్సీ సెల్ ఎస్టి సెల్ జిల్లా, మండల అధ్యక్ష కార్యదర్శులు వివిధ స్వచ్ఛంద సంఘాల మహిళ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దుర్వాసన వెదజల్లుతున్న మల్లంకుంట



(మొదటిపేజీ తరువాయి..)

**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ జనవరి 1**

అచ్చంపేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి మల్లంకుంట చెరువు గత పాలకులు మినీ ట్యాంక్ బండ్లు ఏర్పాటు చేస్తామని చెప్పి మరిచిపోయారు ప్రస్తుతం అది పట్టణంలోని అన్ని మురికి కాలువలో అందులోనే రావడంతో దుర్వాసన వస్తుంది మరియు మల్లంకుంట దగ్గర పరిసర కాలనీవాసులు చెత్త చెదారం చేయడంతో. మల్లంకుంట పై నుంచి వెళుతున్న పాదాచారులకు దుర్వాసన భరించలేక ఇబ్బంది పడుతున్నారు అదేవిధంగా సాయి నగర్ కాలనీలో ఉన్నటువంటి బాలికల వసతి గృహము నుండి నిత్యం విద్యార్థులు పట్టణంలో ఉన్నటువంటి కళాశాల మరియు పాఠశాలలకు మల్లంకుంట కట్టపై నుంచి వెళ్తారు కావున దుర్వాసన భరించలేక విద్యార్థులు నిత్యం ఇబ్బంది పడుతున్నారు ఏంటి విషయాని గమనించి మున్సిపాలిటీ అధికారులు చొరవ తీసుకొని మల్లంకుంటను శుభ్రపరిచే కట్టపై ఉన్న ముళ్ళపదను తొలగించి కట్ట పైన వీధి దీపాలు ఏర్పాటు చేయాలని నేటి ఫోకస్ న్యూస్ ద్వారా విజ్ఞప్తి చేశారు.

# పల్లె ప్రపంచం ఆధ్వర్యంలో జీనియస్ సీజన్-3,క్రీడా సంస్కృతిక పోటీలు

## పల్లె ప్రపంచం అధ్యక్షులు పల్లా కొండలరావు

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాజీ ముఖేష్,బోనకల్లు జనవరి 01:



సంక్రాంతి సందర్భంగా జనవరి 12 13 14 తేదీల్లో జీనియస్ సీజన్ 3 తో పాటు క్రీడా సాంస్కృతిక పోటీలు నిర్వహిస్తున్నట్లు పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు.సోమవారం మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీనియస్ సీజన్ 3 లో తెలుగు వారందరూ పాల్గనవచ్చని తెలిపారు.జనవరి 12 న స్వామి వివేకానంద జయంతి సందర్భంగా చొప్పకట్లపాలెంలో మొదటి రౌండ్ వ్రాత పరీక్ష ఉంటుందన్నారు. ఇందులో సాధించిన మార్కుల ఆధారంగా టాప్ 10 మందికి రెండవ రౌండ్ లో ఐదు విభాగాలతో ట్యాలెంట్ షో జరుగుతుందన్నారు. ఇందులో టాప్ 3 విజేతలకు 5000, 3000, 2000 నగదు బహుమతి తో పాటు సర్టిఫికెట్ ఇస్తామని తెలిపారు. గ్రామ స్థాయిలో క్విజ్, పాటలు, డిబేట్, ముగ్గులు పోటీలు ఉంటాయని తెలిపారు. డిబేట్ లో పాల్గొనేవారు వ్యవసాయం పండుగలా మారాలంటే ఎవరు ఏం చేయాలి? అనే అంశంపై మాట్లాడాలని కోరారు. జనవరి 11వ తేదీ లోపు ఎంట్రీలు పంపాలనీ,ఇతర వివరాలకు 9866925937 నెంబర్ కు కాల్ చేయవలసిందిగా కోరారు. జీనియస్ సీజన్ 2, 3 విజేతలకు జనవరి 14 న చొప్పకట్లపాలెం గ్రామంలో జరిగే సభలో బహుమతి ప్రధానం ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో పల్లెప్రపంచం ఫౌండేషన్ కార్యదర్శి బోయినపల్లి అంజయ్య, కోశాధికారి కొండేటి అప్పారావు, రచ్చ మధు, మార్కపుడి బ్రహ్మం లు పాల్గొన్నారు.



# గుర్తూరు గ్రామంలో స్కిల్ డెవలప్మెంట్ స్థల పరిశీలన..

తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)జనవరి 01:

మండల కేంద్రం లోని గుర్తూరు గ్రామంలో నిర్మితమవుతున్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ భూమి పూజ ప్రారంభం కోసం సీఎం రేవంత్ రెడ్డి ఈ నెల 03న వస్తున్నట్లు తేదీ ఖరారైన విషయం అందరికీ విదితమే ఈ సందర్భంగా సోమవారం పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రాజా రామ్మోహన్ రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిలు గుర్తూరు గ్రామంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ స్థల%శీ% పరిశీలించారు..అనంతరం వారు గుర్తూరు గ్రామంలోని ప్రజలతో ముచ్చటించి వారి అభిప్రాయాలు సూచనలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మెరుగు మల్లేశం గౌడ్,దేవరకొండ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు, కార్యకర్తలు. గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



# జన్మదినం సందర్భంగా మహా అన్నదానం

తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)జనవరి 01:

అన్నదానం మహాదానం అని ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం ఎంతో ఆత్మసంతృప్తి గా ఉంటుందని పద్మ కిరాణం నిర్వాకుడు వ్యాపారి దొడ్డ శ్రీనివాస్ తెలిపారు. సోమవారం తన జన్మదినం సందర్భంగా తొర్రూరు పట్టణ కేంద్రంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సేవా గుణాన్ని అలవర్చుకోవాలని అన్నారు. ప్రజలకు తమకు తోచిన సహాయాన్ని అందించాలని కోరారు. ప్రతి వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి మొబైల్ వాటర్ వెహికల్ ను ఏర్పాటు చేసి చల్లని త్రాగునీరు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నిస్వార్థంతో సేవలందిస్తున్న దొడ్డ శీను ను పలువురు అభినందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ దొంగరి శంకర్, దొడ్డ సునీత, నంగునూరు నాగన్న, శశి కుమార్, రుచిత, అనుష, మారుపెల్లి రవి, నిమ్మల చరణ్, రవి, శేఖర్, విజయ్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు

# మాణిక్యమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆర్థిక వితరణ



## సహాయం చేయడానికి మంచి మనసు ఉండాలి:బీపీ నాయక్

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు జనవరి 01:

బోనకల్ మండల కేంద్రంలోని మాణిక్యమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆంగ్ల నూతన సంవత్సర వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ నాయకుడు బీపీ నాయక్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు అందజేశారు. ఈ నూతన సంవత్సరంలో కూడా సవ్వాళ్లను ఎదుర్కొంటూ ధైర్యంగా ప్రతి ఒక్కరు విజయం సాధించాలని అభిలాషించారు. ట్రస్ట్ అధినేత అంతోటి శివ అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ మంచి గుర్తింపు పొందారని ఆలయ నిర్మాణం లో ఉన్న చర్చి పనులకు ఆర్థిక వితరణ చేస్తూ మరోసారి పెద్దమనసు చాటుకున్నారని, రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చర్చ్ నిర్వాహకులు,మహిళలు, ట్రస్ట్ ప్రతినిధులు తదితర నాయకులు పాల్గొన్నారు.

# బోనకల్ మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ మండల అధ్యక్షులు ఇరుగు జానేష్

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగీ ముఖేష్,బోనకల్లు జనవరి 01:



నూతన సంవత్సరం 2024 లోకి (సోమవారం) నేడు అడుగుపెడుతున్న నేపథ్యంలో బోనకల్ మండల ప్రజలకు వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ మండల అధ్యక్షులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.కొత్త ఏడాది.. కొత్త ఆశలు.. కొత్త కోరికలు.. కొత్త లక్ష్యాలు.. కొత్త ఆశయాలు.. కొత్త నిర్ణయాలు.. కొత్త వేడుకలు.. కొత్త ఉత్సాహం మీతో కలకాలం ఉండాలని కోరుకున్నారు. 2024లో ఇంటింటా ఆనందాలు, ప్రతీ కుటుంబంలో అభివృద్ధి కాంతులు వెల్లి విరియాలని, తెలంగాణలోని ప్రజలతో పాటు,ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# నూతన సంవత్సర సందర్భంగా కవి సమ్మేళనం,పుస్తక ఆవిష్కరణ

హన్మకొండ (నేటి ఫోకస్ న్యూస్)జనవరి 01:





జిల్లా కేంద్రంలోని నూతన సంవత్సరం పురస్కరించుకొని తెలంగాణ రచయితల వేదిక అధ్వర్యం లో జయశంకర్ పార్క్ ఆవరణలో ప్రపంచ ,దేశ కాల మాన పరిస్థితులపై కవి సమ్మేళనం వేదిక అధ్యక్షులు సాధు మహేందర్ అధ్యక్షతన జరిగింది.ప్రారంభ సమావేశంలో సీనియర్ కవి కాసర్ల రంగారావు నల్లెల్ల రాజయ్య రచించిన చావైనా -రేవైనా వీధి నాటిక సింగరేణి ఓపెన్ కాస్టు విధ్వంసాలపై ఆవిష్కరణ చేశారు.తదనంతరం జరిగిన కవి సమ్మేళనంలో పిట్ట సాంబయ్య,కాసర్ల రంగారావు,అనిల్,పాల కుమార స్వామి,నక్క కుమార స్వామి,గుడికందుల ప్రకాశ్ ,నల్లెల్ల రాజయ్య ,యం.మల్లికార్జున్, రాంబ్రహ్మ చారి, ప్రసూన,పాల నందిని ,సాధు మహేందర్ తదితర కవులు పాల్గొని తమ కవితలు చదివి సభికులను అలరించారు.చివరగా వేదిక ఉపాధ్యక్షులు పాలకుమార స్వామి వందన సమర్పణ చేశారు.

# బోనకల్ మండల పోలీస్ సిబ్బంది ప్రజలందరికీ 2024 నూతన సంవత్సర హార్ధిక శుభాకాంక్షలు

### బోనకల్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి.సాయికుమార్




(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు జనవరి 01:

నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని పోలీసు సిబ్బంది ప్రజలందరికీ 2024 నూతన సంవత్సర హార్ధిక శుభాకాంక్షలు తెలుపుతూ ...ప్రజల రక్షణ కొరకు, బోనకల్ మండల పోలీసుల ఆధ్వర్యంలో అదనపు సిబ్బందితో ప్రత్యేక భద్రత ఏర్పాట్లు చేయడం జరిగింది.నూతన సంవత్సర వేడుకల గురించి ఎవరికి ప్రత్యేకమైన కార్యక్రమాలకు లేదా ఈవెంట్లకు పోలీస్ శాఖ ఎటువంటి అనుమతులు జారీ చేయలేదు. ఎవరైనా చట్ట నిబంధనలు ఉల్లంఘించి నూతన సంవత్సర వేడుకల పేరుతో ఏదైనా మ్యూజికల్ లేదా ఎంటర్టైన్మెంట్ లేదా ఈవెంట్ కార్యక్రమాలను ప్రత్యేకంగా నిర్వహిస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయి. అంతే కాకుండా ఎవరైనా ఇటువంటి కార్యక్రమాల పేరుతో, టికెట్లు/ ఎంట్రీ ఫీజుల రూపంలో ప్రజల నుండి డబ్బులు వసూలు చేస్తే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.నూతన సంవత్సర వేడుకల గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని పోలీస్ శాఖ ప్రజలందరికీ ఒక ప్రత్యేక విజ్ఞప్తి చేస్తున్నది. నూతన సంవత్సరం మొదటి రోజు ఏ కుటుంబం విషాదకర ఘటనతో ఆరంభం కాకుండా అన్ని జాగ్రతలు తీసుకోవాల్సిందిగా కోరుచున్నాము.ముఖ్యంగా తల్లిదండ్రులు తమ యుక్త వయసు పిల్లలకు,మరీ ముఖ్యంగా మైనర్ పిల్లలకు, బైక్స్/ కార్లను ఇచ్చినచో, వారు అట్టి వాహనాలను నిర్లక్ష్యంగా లేక మద్యం, మత్తు పదార్థాలు సేవించి నడపడం వలన ప్రమాదాలు జరిగి, దాని వలన వారికి గానీ లేక వారివల్ల ఇతరులకు ప్రమాదం జరిగే అవకాశం ఉంటుంది. కావున ఈ విషయంలో తల్లితండ్రులు అప్రమత్తతో ఉండాలని విజ్ఞప్తి. ఈ సందర్భంగా "డ్రంకెన్ డ్రైవింగ్ " కేసులు నమోదు చేసేందుకు, అతివేగం/ప్రమాదకరంగా వాహనాలు నడిపేవారు మరియు ట్రిబుల్ రైడింగ్ నడిపే వారి కొరకు ప్రత్యేక బృందాలను కూడా ఏర్పాటు చేయడం జరుగుతున్నది. అంతేకాకుండా నూతన సంవత్సర వేడుకల పేరుతో ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లో ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా రోడ్లపై న్యూసెన్స్ చేసినా,లేక ఈవ్ టీజింగ్ లాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్టప్రకారం వారిని అరెస్ట్ చేసి జైలుకు పంపడం జరుగుతుంది. పై విషయాలన్నీ దృష్టిలో ఉంచుకొని ప్రజలందరూ పోలీసు వారితో సహకరించి పూర్తి శాంతియుత మరియు ఆహ్లాదకరమైన వాతావరణం లో నూతన సంవత్సర వేడుకలు సంతోషంగా జరుపుకోవాలని విజ్ఞప్తి. ఈ నూతన సంవత్సర వేడుకలు ఎవరింట్లో కూడా విషాదాన్ని నింపకూడదని కోరుకుంటూ,అందుకొరకు ప్రజలందరూ మా సూచనలు పాటించి అన్ని చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నానము.

# ప్రత్యక్ష రాజకీయాల్లోకి యువత రావాలి

### బేడ బుడగ జంగాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి..
### నూతన రాష్ట్ర సభ్యుల ఎన్నిక యువత సంఘ కార్యకలపాలలో భాగస్వామ్యం అవ్వాలి..
### నేషనల్ బేడ బుడగ జంగం రిజర్వేషన్ పోరాట సమాఖ్య సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పస్తం సైదులు..



తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)జనవరి 01:

ప్రత్యక్ష రాజకీయాల్లోకి యువత రావాలని నేషనల్ బేడ బుడగ జంగం రిజర్వేషన్ పోరాట సమాఖ్య సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పస్తం సైదులు పిలుపునిచ్చారు.సోమవారం తొర్రూర్ మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలోని స్థానిక కార్యాలయంలో నేషనల్ బేడ బుడగ జంగం రిజర్వేషన్ పోరాట సమాఖ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అల్లం అర్జున్ రాజు,మహబూబాద్ జిల్లా వర్కింగ్ ఉపాధ్యక్షుడు కొండపల్లి వెంకటాచలం,తొర్రూర్ డివిజన్ సలహాదారుడు పస్తం హుస్సేన్ లకు నియామక పత్రాన్ని ఎన్ బీబీజేఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పస్తం సైదులు వారికి అందజేశారు.

ఈ సందర్భంగా పస్తం సైదులు మాట్లాడుతూ..ఎస్సి ఉపకులాల్లో అత్యధిక జనాభా కలిగి ఉన్న బేడ(బుడగ)జంగాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.రాజకీయంగా,సామాజికంగా, ఆర్థికంగా,విద్యాపరంగా అభివృద్ధి చెందాలంటే బేడ(బుడగ)జంగం యువత సంఘ కార్యకలపాలలో భాగస్వామ్యం అవ్వాలని కోరారు.అనంతరం నూతనంగా ఎన్నికైన సభ్యులు అల్లం అర్జున్ రాజు,కొండపల్లి వెంకటాచలం,పస్తం హుస్సేన్ లు మాట్లాడుతూ...తమపై నమ్మకంతో ఎన్ బీబీజేఆర్పీఎస్ సంఘంలో పదవులకు నియమించిన వ్యవస్థాపక అధ్యక్షులు పస్తం సైదులుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో నేషనల్ బేడ(బుడగ)జంగం రిజర్వేషన్ పోరాట సమాఖ్య సంఘం కార్యకర్తలు నేషనల్ ఉపాధ్యక్షుడు కిన్నెర చిన్న గురవయ్య, నేషనల్ జనరల్ సెక్రెటరీ పత్తి లక్ష్మణ్,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు తూర్పాటి బిక్షం,తెలంగాణ రాష్ట్ర యూత్ అధ్యక్షుడు పస్తం లక్ష్మణ్,తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కిన్నెర శ్రీనివాస్,మహబూబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్కుటి రామరాజు,తొర్రూర్ మండల కన్వీనర్ తూర్పాటి నాగరాజు,తొర్రూర్ డివిజన్ సాయి నగర్ కార్యదర్శి చార్ల సాంబశివుడు,పస్తం సాంబ తదితరులు పాల్గొన్నారు.



## మధిర సేవాసమితి నూతన సంవత్సరం క్యాలెండర్స్ ను ఆవిష్కరించిన డా.కోట రాంబాబు

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,మధిర జనవరి 01:

మధిర లోని మెయిన్ రోడ్ నందు వినాయకుడి గుడి వద్ద మధిర సేవాసమితి నూతన సంవత్సర క్యాలెండర్స్ ను కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డా.కోట రాంబాబు ఆవిష్కరించారు.పలువురికి నూతన సంవత్సర క్యాలెండర్స్ ను రాంబాబు చేతుల మీదుగా అందించారు.ఈ సందర్భంగా విచ్చేసిన డా.కోట రాంబాబు కు మధిర సేవాసమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పల్లపోతుల ప్రసాదరావు,మిరియాల కాశీ విశ్వేశ్వర రావు,కోమటిది శ్రీనివాసరావు,మువ్వా రామకృష్ణ, ఎర్రా లక్ష్మణ్ రావు, షేక్ జహంగీర్, ఇరుకుల్ల లక్ష్మి నరసింహారావు, బాహాటం వనజ,బాహాటం శ్రీనివాసరాజు,వందనపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా అంబరాన్నంటిన నూతన సంవత్సర వేడుకలు


తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)జవవరి 01 :



పట్టణ కేంద్రంతో పాటు మండల వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు అంబరాన్నంటాయి. ఆయా గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాలు ఆద్యంతం అలరించాయి. చిన్నాపెద్దా ఉత్సాహంగా ఆడిపాడారు. యువతీ, యువకులు అర్ధరాత్రి 12 గంటలు కాగానే ఇండ్ల నుంచి బయటకు వచ్చి పరస్పరం న్యూ ఇయర్ విషెస్ చెప్పుకొన్నారు. మిఠాయిలు పంచడంతోపాటు టపాసులు కాల్చి ఆనందం వ్యక్తం చేశారు. బైక్‌లపై తిరుగుతూ సందడి చేశారు. డీజే పాటలకు డ్యాన్స్ చేస్తూ మైమరిచిపోయారు. 2024ను ఆహ్వానిస్తూ ఇంటి ముంగిళ్ళలో మహిళలు ముగ్గులు వేశారు. కొత్త ఏడాది అందరికీ శుభాలు కలగాలని ఆకాంక్షించారు. పాత ఏడాదికి వీడ్కోలు చెబుతూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ యువతులు చేసిన నృత్యాలు ఆద్యంతం అలరించాయి. పట్టణంలో ధర్మ శ్రీ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు ధరావత్ విమల ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళలంతా ఒక్కచోట చేరి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో విజ్ఞాన్ మోడల్ పబ్లిక్ స్కూలో కరాటే పోటీలు

ఉమ్మడి మెదక్ జిల్లా నేటి ఫోకస్ న్యూస్ మిని రఘుపతి:



సదాశిపేట విజ్ఞాన్ మోడల్ పబ్లిక్ స్కూల్లో షాటోకాన్ కరాటే బెల్ట్ ఎగ్జామ్ నిర్వహించడం జరిగినది ఈ యొక్క పోటీలలో పాల్గొన్నటువంటి విద్యార్థి విద్యార్థినులు ఈ యొక్క కార్యక్రమానికి శంకర్ సార్, చందర్ సార్, అశోక్ మాస్టర్, సిద్దు మాస్టర్, డోసోలో ఉన్నటువంటి బ్లాక్ బెల్ట్ వారు అందరూ వచ్చి ఈ యొక్క కార్యక్రమాన్ని దిగు ఏం చేసినారు వైట్ బెల్ట్ నుంచి బ్లాక్ బెల్ట్ వరకు ఈ ఎగ్జామ్ లో పాల్గొన్నారు తదనంతరం పాల్గొని వారి యొక్క నైపుణ్యాన్ని ప్రదర్శించి బెల్టు, సర్టిఫికెట్, పొందినారు ఈ కార్యక్రమంలోసంగారెడ్డి, నారాయణఖేడ్, జహీరాబాద్, వికారాబాద్, విద్యార్థి విద్యార్థినిలు పాల్గొన్నారు ఈరోజు బెల్ట్ ఎగ్జామ్ లో నైపుణ్యం చాటినటువంటి ఉత్తీర్ణయ్ పాస్ అయినటువంటి వారికి బెల్టు సర్టిఫికెట్లు ప్రధానము చేయడం జరిగినది.